క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి


మహిళను ఓటు అడుగుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్/యాడికి: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 34వ వార్డులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. తాడిపత్రిలో అభివృద్ధి ఎమ్మెల్యే పెద్దారెడ్డితోనే సాధ్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. అలాగే ఆయన యాడికి మండలంలోని తిరునాంపల్లె, తిప్పారెడ్డిపల్లెలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, సీజేఎస్ కన్వీనర్ శివప్రసాద్, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఉప మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, నాయకులు ఉమ్మడి రామాంజుల రెడ్డి, రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగాంజనేయ రెడ్డి, వీరాంజనేయ రెడ్డి, హేమంత్‌కుమార్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నైరుతీరెడ్డికి ఉగాది సేవా పురస్కారం


మున్సిపల్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: సామాజిక సేవా కార్యక్రమాల్లో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ నైరుతీరెడ్డిని జనవిజ్ఞాన వేదిక నాయకులు శుక్రవారం సేవా పురస్కారంతో సత్కరించారు. స్థానిక సాయి మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉగాది సేవా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేవీవీరాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, నాయకుడు చిట్టిబాబు, ప్రాణదాత సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించుకుందాం


అత్తిరాలదిన్నెలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

పెద్దపప్పూరు: ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎంపీ శంకర్‌నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి కోరారు. శుక్రవారం సాయంత్రం ఆయన అత్తిరాలదిన్నెలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు వాసుదేవరెడ్డి, మల్లికార్జున రెడ్డి,రామక్రిష్ణా రెడి, ఓబిరెడ్డి, ఎంపీపీ వెంకటరామి రెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెకరట్రీ రవిప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామూర్తిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీ నాగవేణి, వరదాయపల్లి శివారెడ్డి, సుంకేసులపల్లి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

గుత్తి: పట్టణంలోని కర్నూలు రోడ్డులో శుక్రవారం ఆటోలో నుంచి మంజు అనే వ్యక్తి జారి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఆటోలో వెనుక వైపు కూర్చున్న మంజు స్పీడ్ బ్రేకర్ వద్ద ఆటో కుదుపునకు గురవడంతో కిందపడ్డాడు. గాయపడిన అతడిని ఆటో డ్రైవర్ ఆస్పత్రికి తరలించాడు.

వైఎస్సార్‌సీపీ నాయకుల 'ఆత్మీయ పలకరింపు'


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

గుత్తి: పట్టణంలోని 12, 13వ వార్డుల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ పీరా, కౌన్సిలర్లు నజీర్, మర్తాడు హసీనా, వాల్మీకి శివ, ఫరూక్, వరదరాజులు, కేవీ రమణ, నరేష్, వార్డు ఇన్‌చార్జ్ ఫయాజ్, గౌస్ ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థి వై.వెంకటరామిరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, బేడల వెంకటరాముడు, సీవీ రంగారెడ్డి, కటిక ఖురేషి అన్వర్, షఫి, డిష్ అన్వర్, రవూఫ్, రమేష్‌రెడ్డి, చెన్నాజీ, విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమాభివృద్ధి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ప్రచారం
- సంక్షేమానికి పట్టం కట్టాలని పిలుపు


ఇల్లూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య


పల్లె నిద్రలో భాగంగా శివరం ఎస్సీ కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

గార్లదిన్నె: సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం పాలన సాగిందని, ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకర్‌నారాయణ కోరారు. శుక్రవారం మండలంలోని ఇల్లూరు, ముంటిమడుగు, ఎం.కొత్తపల్లి, ఎం.కొత్తూరు, రామ్‌దాస్‌పేట, అంకంపేట, శిరివరం, గుడ్డాలపల్లి గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' అనే కార్యక్రమంలో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ వీరాంజనేయులు, అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎగ్గుల శ్రీనివాసులుతో కలసి వారు ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఇల్లూరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన మేలు, అభివృద్ధి గురించి వివరించారు. చంద్రబాబు పెత్తందారులకు టికెట్ ఇస్తే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదవాళ్లకు టికెట్ ఇచ్చారన్నారు. శింగనమల ఎమ్మెల్యే టికెట్ టిప్పర్ డ్రైవర్‌కు ఇచ్చారని చంద్రబాబు అవహేళన చేశారన్నారు. సంక్షేమ పథకాలు, వలంటీర్, సచివాలయ వ్యవస్థ మళ్లీ కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి జరిగిందన్నారు. సంక్షేమ పథకాలతో లక్షలాది మంది పేదల జీవితాల్లో సీఎం వైఎస్ జగన్ వెలుగులు నింపారన్నారు. 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమన్నారు. అలాగే టీడీపీ ప్రభుత్వంలో పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టామని చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా లేదన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఎదుర్కొనే సత్తా లేక, ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకుని,మరొసారి ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందన్నారు. చంద్ర బాబు ఎంత మందితో పొత్తులు పెట్టుకున్న ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులైలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, పాలఏకిరి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరంధామ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఇల్లూరు, శివరం సర్పంచులు జయరాముడు, జగన్నాథ, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో 'పల్లె నిద్ర'

ప్రచారం అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు శివరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రాత్రికి పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

దశాబ్దాల కల నెరవేర్చిన ఎమ్మెల్యే

గార్లదిన్నె: మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. శింగనమల చెరువుని లోకలైజేషన్ చేయడానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఎంతగానో కృషి చేసిందన్నారు. అలాంటి వారిపై టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణి అర్థంలేని ఆరోపణలు చేస్తూ జియోకి, జీఓకు తేడా లేకుండా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారో లేదో గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి అడగాలని సూచించారు. 2014 నుంచి 2019 వరకూ ప్రజలు టీడీపీ పరిపాలన చూసి విసుగు చెంది 2019లో ఇంటికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కూడా టీడీపీని ఇంటికి పంపడం ఖాయమన్నారు. శింగనమల నియోజకవర్గంలో వైస్సార్‌సీపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్‌కు నివాళి


తాడిపత్రిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్/యాడికి: మొదటి ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడిపత్రిలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చేసిన సేవలు, త్యాగాలను ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే యాడికి మండల కేంద్రంలో చెన్నకేశవస్వామి దేవాలయం ఆవరణలో శుక్రవారం మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

మద్యం విక్రేత అరెస్టు

తాడిపత్రి అర్బన్: మద్యం విక్రయిస్తున్న ఓ మహిళను అర్బన్ పోలీసులు అరెస్టు చేశారు. ఆమె నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్‌లో మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం అందుకున్న ఎస్ఐ .. సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ వన్నూర్ అనే మహిళను అదుపులోకి తీసుకుని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

గుంతకల్లు రూరల్: మండలంలోని వైటీ చెరువు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బోయ సుంకన్న అనే వ్యక్తి శుక్రవారం అరెస్ట్ చేసి, 40 బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ సురేష్ తెలిపారు.

పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి


పెద్దవడుగూరులో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు/తాడిపత్రి రూరల్/తాడిపత్రి టౌన్: పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కోరారు. శుక్రవారం ఆయన పెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలోని సుంకులమ్మతల్లి , కుంటిమ్మతల్లి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి పక్కన ఉన్న కాలనీలో ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు అందేలాగా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకరావచ్చని సూచించారు. ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తానని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గూడూరు సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, యువజన విభాగం కన్వీనర్ కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశంరంగస్వామి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, అనంతపురం పార్లమెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, క్రిష్టిపాడు మల్లేశ్వరరెడ్డి, బాషా, మంజునాథరెడ్డి, నాగరాజు, మోహన్, కమలాకర్‌రెడ్డి, సర్పంచ్ శివకృష్ణ, గోవర్ధన్‌రెడ్డి, మధు, లకుమ్మపల్లి హరి, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే తాడిపత్రి పట్టణంలోని సీపీఐ కాలనీ, పట్టణ సమీపంలోని ద్వారాక విల్లాస్ లో శుక్రవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రచారం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత, చింతల వెంకటరమణస్వామి ఆలయ కమిటీ ధర్మకర్త కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, నాయకులు సూర్య, బాబయ్య, తేజ తదితరులు పాల్గొన్నారు.


తాడిపత్రిలో ఎమ్మెల్యే కారు తనిఖీ చేస్తున్న పోలీసులు

వైఎస్సార్‌సీపీలో చేరిన 20 కుటుంబాలు

తాడిపత్రి పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీరాములు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో చేరాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఫోటోను బహుమతిగా అందజేశారు. పార్టీలో చేరిన రాజన్న, అశోక్, కుమార్, ఉదయ్, ఖాదర్ తదితరులకు ఎమ్మెల్యే కండువా వేసి ఆహ్వానించారు.

ఎమ్మెల్యే కారు తనిఖీ

తాడిపత్రి పట్టణంలోని యల్లనూరు రోడ్డులో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే పెద్దారెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. వాహనాన్ని తనిఖీ చేయాలని ప్రచారానికి వెళ్తున్న ఎమ్మెల్యేను పోలీసులు కోరారు. వాహనం నుంచి బయటకు వచ్చిన ఎమ్మెల్యే తనిఖీకి సహకరించారు. వాహనాన్ని తనిఖీ చేసిన అనంతరం ఎమ్మెల్యే ప్రచారానికి బయలుదేరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి


చిన్నజలాలపురంలో ప్రచారం నిర్వహిస్తున్న రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల

శింగనమల: వైఎస్సార్‌సీపీ అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులును గెలిపించాలని రాష్ట్ర నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రమీల కోరారు. శుక్రవారం మండలంలోని చిన్నజలాలపురం, నాగులగుడ్డం, తండా, ఆకులేడు, మదిరేపల్లి గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

10లోగా దరఖాస్తు చేసుకోవాలి

గుంతకల్లుటౌన్: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయదలచిన విద్యార్థులు ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ అష్రఫ్ అలీ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి పరీక్షలు రాసిన వారితో పాటు పాసైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక కళాశాలలో దరఖాస్తుదారుల కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

మహిళలకు చీరల పంపిణీ


చీరలను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఫయాజ్‌బాషా

తాడిపత్రి అర్బన్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఫయాజ్‌బాషా ట్రస్టు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు హీరాపురం ఫయాజ్ బాషా పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో 1,500 మంది మైనార్టీ మహిళలకు చీరలను అందజేశారు. ఏటా ఫయాజ్‌బాషా ట్రస్టు ఆధ్వర్యంలో మౌజన్, ఇమామ్‌లకు రంజాన్ తోఫాతో పాటు పేద మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు వలి, ఉపాధ్యక్షుడు మహబుబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు చవ్వా రాజశేఖర్‌రెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రసాద్, వలి పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

పామిడి: మండల కేంద్రంలో పదవీ విరమణ పొందిన హెచ్‌ఎం కే జయరాజును శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుత్తి ఎంఈఓ రవినాయక్, పాస్టర్ రెవరెండ్ బీ విశ్వ మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించండి

గుంతకల్లు రూరల్/శింగనమల: సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు రెడ్డి సూచించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ బాయ్స్ హైస్కూల్‌లో నియోజకవర్గవ్యాప్తంగా మూడు మండలాలకు సంబంధించిన 240 మంది పోలింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గుంతకల్లు, గుత్తి, పామిడి తహసీల్దార్లు శేషఫణి, భారతి, చంద్రశేఖర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం సమీపంలోని ఎస్ఆర్ఐటీలో శింగనమల నియోజకవరంలోని పీఓ, ఏపీఓలకు ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఓ వెన్నెల శ్రీను, తహసీల్దార్లు, సెక్టార్ ఆఫీసర్లు, ట్రైనర్లు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి సీఎం చేయండి

- ఎమ్మెల్యే వైవీఆర్ పిలుపు
- వైఎస్సార్‌సీపీలోకి ముస్లింల చేరిక


రామరాజుపల్లిలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి

పామిడి: రాష్ట్ర సంక్షేమమే పరమావధిగా పనిచేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో టీడీపీ నుంచి ముస్లిం కుటుంబాల పార్టీలో చేరిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తేవాలన్నారు. కులమతాలు, పార్టీల బేధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సీఎం జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు వస్తున్న జనాదరణే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ జన సునామీతో చంద్రబాబు అండ్ కో పార్టీలకు వెన్నులో ఒణుకు పుడుతోందన్నారు. ఇంటిపన్నుల తగ్గింపుతో పాటు మౌలికవసతుల కల్పనే ధ్యేయంగా పామిడిని అభివృద్ధి పథంలో పయనింపజేశామన్నారు. మాజీ సీఎం చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, ఎల్లో మీడియా, టీడీపీ కోవర్టు, ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుటిలయత్నం పింఛన్‌దారుల పాలిట శాపంగా మారిందన్నారు. ఇక గుంతకల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ అంటే సొంతపార్టీతో పాటు నియోజకవర్గ ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ప్రజలకు ఏ ఒక్క మేలు చేయని చంద్రబాబు, జనసేన, బీజేపీ పార్టీలను ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయన్నారు. కార్యక్రమంలో గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకుడు బీ ఆసిఫ్, మాజీ కౌన్సిలర్ బీ రుక్మాన్, ఫర్యాద్, గౌస్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ సమక్షంలో టీడీపీ నుంచి 70 ముస్లిం కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. టీడీపీకి చెందిన పీ ఫరీద్‌ఖాన్, మైనుద్దీన్‌ఖాన్, షఫీ ఉల్లాఖాన్, ఆయూబ్‌ఖాన్, ఫయాజ్‌ఖాన్ ఆధ్వర్యంలో పలు ముస్లిం కుటుంబాలను ఎమ్మెల్యే పార్టీలోకి స్వాగతించారు.

పార్టీ విజయానికి సైనికుల్లా పనిచేయండి

వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని రామరాజుపల్లి, ఎదురూరు, గజరాంపల్లి, పొగరూరు, తంబళ్లపల్లి, నీలూరు గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈసందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల్లో అపూర్వ స్వాగతం లభించింది. ఎమ్మెల్యే ఆయా గ్రామాల ప్రజలతో సమావేశమై ముఖాముఖి మాట్లాడారు.


పామిడిలో కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

అన్నివర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తేవాలన్నారు. సీఎంగా జగన్‌ను, ఎమ్మెల్యేగా నన్ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణ రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి బీ రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, సర్పంచ్‌లు డీసీ ముత్యాల్‌రెడ్డి, మహేశ్వరమ్మ, రంగమ్మ, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

శోక సంద్రంలో నిఖిల్ కుటుంబం


నిఖిల్ చౌదరి(ఫైల్)

యాడికి: వడదెబ్బతో కర్నూలులో గురువారం మృతి చెందిన మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన నిఖిల్ చౌదరి అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. దీంతో నిఖిల్ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. వివరాలు.. గ్రామానికి చెందన క్రిష్ణమరాయలు , గాయత్రి దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు. నాలుగేళ్ల క్రితం క్రిష్ణమరాయలు అనారోగ్యంతో మృతి చెందాడు. కుమారుడు నిఖిల్ చౌదరి కర్నూల్‌లో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. గత మంగళవారం రాయలచెరువుకు వచ్చిన నిఖిల్ పెద్దవడుగూరు మండలంలోని కొండుపల్లెలో ఉన్న గనుల్లో ఎండలో కలియ తిరిగాడు. బుధవారం కర్నూలుకు వెళ్లగా రాత్రి అస్వస్థతకు గురయ్యాడు. గురువారం ఆరోగ్యం సరిగాలేదని స్నేహితులకు తెలుపగా నిఖిల్‌ను ఆస్పత్రికి తరలించగా అప్పటికే నిఖిల్ చౌదరి ప్రాణాలు వదిలాడు. మృతదేహాన్ని రాయల చెరువుకు తరలించి శుక్రవారం ఉదయం అంత్యక్రియలు పూర్తి చేశారు. భర్త మృతి చెందటం, కుమార్తెలు అమెరికా నుంచి రాకపోవడంతో గాయత్రి అంతా తానై బంధువుల సాయంతో కుమారుడి అంత్యక్రియలు పూర్తి చేసింది.

సంక్షిప్త సమాచారం

నేడు వీరాంజనేయులు ప్రచారం

శింగనమల(బుక్కరాయసముద్రం): బుక్కరాయసముద్రం మండలంలోని రెడ్డిపల్లి, రేకులకుంట, అమ్మవారిపేట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు శుక్రవారం ప్రచారం చేయనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ నరేష్ తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నాటు సారా ఊట ధ్వంసం

గుత్తి/రూరల్: కర్నూలు జిల్లా చెరువు తండా సమీపంలో శుక్రవారం గుత్తి సెబ్ పోలీసులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. దాడుల్లో 2,800 లీటర్ల నాటు సారా బెల్లం ఊటను ధ్వంసం చేశారు. పోలీసుల రాకను పసిగట్టిన నిందితులు గుంతకల్లు మండలం ఇమాంపురానికి చెందిన అంజనీకుమార్, కదిరిపల్లికి చెందిన సోమ్లానాయక్, వెంకటేష్ నాయక్ పరారీ అయ్యారు. పోలీసులు మూడు బైక్‌లు సీజ్ చేశారు. 120 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. సెబ్ సీఐ శివసాగర్, ఎస్ఐ సునీల్ కుమా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అప్పులబాధతో వ్యక్తి ఆత్మహత్య

గార్లదిన్నె: మండలంలోని మర్తాడులో శుక్రవారం అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాలు మేరకు గ్రామానికి చెందిన మల్లికార్జున(38), భార్య మల్లీశ్వరి వ్యవసాయం, చేనేత కార్మికులుగా జీవనం సాగించేవారు. 1.5 ఎకరాల్లో చీనీ చెట్లు సాగు చేసేవారు. కొత్తగా బోర్లు వేయడానికి, పంట పెట్టుబడి, చేనేత ముడి సరుకుల కోసం ఇతరుల వద్ద దాదాపు రూ.10 లక్షలు అప్పు చేశాడు. రుణదాతల ఒత్తిళ్లు ఎక్కువవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో మల్లికార్జున ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీధర్ తెలిపారు.

కేంద్రబృందాల కవాతు

పెద్దపప్పూరు: మండలంలోని చీమలవాగుపల్లి, పసలూరు గ్రామాల్లో పెద్దవడుగూరు సీఐ రోషన్, ఎస్ఐ శరత్‌చంద్ర నేతృత్వంలో కేంద్ర పోలీసు బృందం శుక్రవారం కవాతు చేశారు. గ్రామాల్లో చిన్న సమస్య ఉన్నా పోలీసులకు సమాచారం అందించాలని వారు సూచించారు.

ఘనంగా జుమ్మతుల్ విదా నమాజు

గుత్తి రూరల్: ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలోని చివరి శుక్రవారం(జుమ్మతుల్‌విదా)ను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి, గుత్తి ఆర్ఎస్, మండలంలోని బసినేపల్లి, కొత్తపేట, మాముడూరు, అబ్బేదొడ్డి, ఊటకల్లు, రజాపురం గ్రామాల్లో ముస్లిం సోదరులు మసీదుల్లో ప్రత్యేక నమాజు చేశారు. ఈ సందర్భంగా మసీదుల్లో మత గురువులు మహమ్మద్ ప్రవక్త (సల్లల్ల హు అసల్లం) జీవిత విశేషాలను వివరించారు.

సీఎం జగన్‌తో రాష్ట్రాభివృద్ధి

గుత్తి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించిందని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని రజాపురం గ్రామంలో శుక్రవారం ఐటీ వింగ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో రూ.13 లక్షల కోట్ల సంపదను మహిళల బ్యాంకు ఖాతాల్లో సీఎం జగన్ జమచేశారన్నారు. ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు పింఛన్ల పంపిణీని అడ్డుకుని, పింఛన్‌దారులను అవస్థలకు గురిచేశాన్నారు. ఎన్నికల్లో చంద్రబాబుకు బుద్ధి చెప్పేందుకు పింఛన్‌దారులు సిద్ధంగా ఉన్నారన్నారు. మరోసారి జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, దేవేంద్ర, హరినాథ్, కోటేశ్వరరావు, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రబోధానందస్వామి జయంతి

తాడిపత్రిటౌన్: మండలంలోని చిన్నపొలమడ గ్రామంలోని ప్రబోధానంద స్వామి ఆశ్రమంలో శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక, ఒరిస్సా, తెలంగాణకు చెందిన దాదాపు 10 వేల భక్తులు ప్రబోధానందస్వామి సమాధిని దర్శించుకుని, పార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి రచించిన 101వ గ్రంథం సిద్ధిబోధను విడుదల చేశారు.